AP 4PG 8-7- 2026 WEDNESDAYqxp_Layout 1 08-07-2026 09:22 AM Page 2



## టి. కొత్తపల్లిలో రైతులకు పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ



యాడికి, జూలై 7 (అనంత ప్రభ

యాడికి మండలం టి. కొత్తపల్లి గ్రామంలో మంగళవారం రైతులకు పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన రైతులకు పాస్‌బుక్కులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారి రంగస్వామి మాట్లాడుతూ, ప్రభుత్వం భూ సంబంధిత సేవలను పారదర్శకంగా అందిస్తున్న నేపథ్యంలో రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూరికార్డులకు సంబంధించిన సమస్యలను రెవెన్యూ శాఖ ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఏలు ప్రభాకర్, రామకృష్ణ, ధనుంజయ, ఉపేంద్ర, కుమార్, దామోదర్, శ్రీనివాసులు, సుబ్బయ్య, రమేష్‌బాబు, జయన్న, గోపాల్, హరి, రుక్మిణి దేవి తదితరులు, రైతులు పాల్గొన్నారు

## డెంగ్యూ నివారణకు ఫ్రైడే డ్రై డే పాటించాలి



యాడికి, జూలై 7 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి ఓబులు ఆదేశాల మేరకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా తాడిపత్రి పాతకోట అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ తేజ ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రజలకు డెంగ్యూ నివారణ చర్యలు, ఫ్రైడే డ్రైడే ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఏఎన్ఎంలతో జరిగిన సమావేశంలో వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, జ్వరంతో బాధపడుతున్న వారికి రక్తపూత పరీక్షలు నిర్వహించాలని సూచించారు పీహెచ్ఎన్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు

## 80వ బూత్‌లో ఇంటింటికీ ఓటరు ఫారాల పంపిణీ



యాడికి జూలై 7 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కోటవీధి 80వ బూత్ పరిధిలో మంగళవారం ఓటరు నమోదు, సవరణల ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్‌వో) జ్యోతిర్మయి, బీఎల్ఏలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు, సవరణలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేరు, చిరునామా, వయస్సు లేదా ఇతర వివరాల్లో మార్పులు, సవరణలు అవసరమైతే సంబంధిత ఫారాలను నింపి సమర్పించాలని తెలిపారు. ఓటరు జాబితాను పూర్తి స్థాయిలో ఖచ్చితంగా రూపొందించేందుకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

## జూలై 10న యాడికిలో ప్రత్యేక విద్యుత్ అదాలత్



యాడికి, జూలై 7 (అనంత ప్రభ)

విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఈ నెల 10వ తేదీ (శుక్రవారం) యాడికిలోని విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు మండల విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఏఈ) విజయుడు తెలిపారు. ఈ ప్రత్యేక అదాలత్‌కు సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులు జి. మధుకుమార్, సాంకేతిక సభ్యులు ఎ. శ్రీనివాసబాబు, స్వతంత్ర సభ్యురాలు డబ్ల్యూ. విజయలక్ష్మితో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఉన్న వినియోగదారులు ఈ అదాలత్‌కు హాజరై తమ ఫిర్యాదులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఏఈ విజయుడు కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## యాడికిలో దస్తావేజు లేఖరుల నిరసన



యాడికి, జూలై 7 (అనంత ప్రభ)

రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటీకరించే చర్యలను నిలిపివేయాలని, ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యాడికి మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట మంగళవారం దస్తావేజు లేఖరులు నిరసన చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు నిర్వహించిన ఈ ఆందోళనలో లేఖరులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రిజిస్ట్రేషన్ సేవలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం వల్ల దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలని, లేఖరుల లైసెన్సులను పునరుద్ధరించాలని కోరారు. జీవో నెం.396ను వెంటనే ఉపసంహరించుకోవాలని, తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమము చేసామని తెలిపారు. అనంతరం తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అసిస్టెంట్ సుశీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు బండారు రామకేశవులు, జూటూరు అబ్దుల్ రజాక్, నవీన్ కుమార్, ఈశ్వరప్ప, నరేష్, రుక్కు, దుర్గా, గంగాధర్, నాగార్జున, సుబ్బారెడ్డి, రత్నం తదితరులు పాల్గొన్నారు

## సర్వసభ్య సమావేశానికి కోరంలేక చితికిలబడ్డ ఎంపీడీవో






కూడేరు, జూలై 7 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం పక్కన వెలుగు ఆఫీస్ లో మంగళవారం రోజున ఎంపీడీవో అధికారులు ప్రజాప్రతినిధులతో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అధికారులు దుమ్మా కొట్టగా ప్రజా ప్రతినిధులు లేక సభ వెలవెల పోయింది. దాంతో కోరం సరిగ్గా లేకపోతే సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేయాల్సి ఎంపీడీవో కోరం సరిగా లేనప్పటికీ సర్వసభ్య సమావేశాన్ని యధావిధిగా కొనసాగించడం అధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. కలగళ్ల ఎంపీటీసీ సర్వసభ్య సమావేశానికి వచ్చి సమావేశంలో పాల్గొనలేదు. ఎంపీపీ చాంబర్ నందు ఉన్న ఎంపీటీసీతో ఎలాగైనా సమావేశపు హాజరు బుక్కులో సంతకాలు చేయించుకోవాలని యోచించిన ఎంపీడీవో తన సిబ్బంది అయినా సీనియర్ అసిస్టెంట్ ద్వారా బలవంతంగా సమావేశపు హాజరు బుక్కులో ఒక ఎంపీటీసీతో సంతకాలు చేయించి కోరం సక్రమంగా ఉండి సభను నిర్వహించమన్నట్టుగా ప్రయత్నించి సభ నిర్వహణ ఖర్చులలో చేతివాటాన్ని ప్రదర్శించేందుకే ప్రయత్నించినట్లు తెలుస్తోంది. గతంలో కూడా సర్వసభ్య సమావేశపు నిర్వహణ ఖర్చులలో చేతివాటాన్ని ప్రదర్శించి సర్వసభ్య సమావేశానికి హాజరుకాని ఎంపిటిసి లకు ఓటీపీలను పంపి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ సమావేశపు నిర్వహణ ఖర్చులను తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తోంది.

## యాడికిలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదినం -- ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



యాడికి, జూలై 7 (అనంత ప్రభ)

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 62వ జన్మదిన వేడుకలు, ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని యాడికి మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయం సమీపంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కేక్ కట్ చేసి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సామాజిక న్యాయం సాధనలో ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, ఎస్సీ వర్గీకరణ అమలుతో పాటు సామాజిక సమానత్వం కోసం ఎమ్మార్పీఎస్ చేపడుతున్న ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాడికి మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి జానకిరాముడు మాదిగ, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు మాదిగ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పందు శ్రీరాములు, నరసింహులు, సూర్యుడు, గాంధీ, వెంకటరాముడు, రామాంజనేయులు, కుల్లాయప్ప, చిన్న రాముడు, టైలర్ పుల్లయ్య, హనుమంతు, సూర్యనారాయణ, బాబయ్య, శివ, పెద్దిరాజు, వెంకటేష్, రమణయ్య తదితరులు హాజరయ్యారు.

ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు

## ఎస్ఐఆర్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలి: సిద్ధార్థ నాయుడు



ఆదోని, జూలై 7 (అనంత ప్రభ)

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) వెరిఫికేషన్ ప్రక్రియను ప్రతి ఓటరు సకాలంలో పూర్తి చేసుకోవాలని టీడీపీ యువనేత సిద్ధార్థ నాయుడు కోరారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో మొత్తం 2,67,980 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు సుమారు 1.20 లక్షల మంది మాత్రమే గణన ఫారాలు సమర్పించినట్లు తెలిపారు. గడువు ముగియడానికి మరో ఏడు రోజులు మాత్రమే ఉన్నందున ఇంకా ఫారాలు సమర్పించని వారు వెంటనే తమ బూత్ స్థాయి అధికారిని (బీఎల్‌వో) సంప్రదించి ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. గడువులోగా గణన ఫారం సమర్పించకపోతే ఓటరు జాబితాలో పేరు తొలగించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికే వెరిఫికేషన్ పూర్తి చేసిన వారు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పొరుగువారికి కూడా అవగాహన కల్పించి ఈ ప్రక్రియను పూర్తి చేయించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో తిమ్మప్ప, శివప్ప, సుబ్బు, తిరమల పాల్గొన్నారు

## తహసీల్దార్, ఎస్ఐకి ఘన సన్మానం



గుంతకల్లు, జూలై 7 (అనంత ప్రభ)

వజ్రకరూరు మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జయశ్రీ, శాంతిభద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలందిస్తున్న సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం. నాగస్వామిని మంగళవారం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరి ప్రసాద్ యాదవ్, ఏపీ మోడల్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రిన్సిపల్ గంగాధర్ సన్మానించారు. ఈ సందర్భంగా జయశ్రీకి నూతన బాధ్యతల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఎస్ఐ నాగస్వామి విధి నిర్వహణను కొనియాడారు. కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ అధ్యాపకుడు రవిచంద్ర, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ వేదికగా ఆల్ పొలిటికల్ పార్టీస్ మీటింగ్




కూడేరు, జులై 7 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం నందు సోమవారం రోజున ఉదయం 11 గంటలకు మండల తహశీల్దారు మోహన్ కుమార్ అన్ని పార్టీల బి ఎన్ ఏ లతో సమావేశాన్ని నిర్వహించారు. అన్ని పార్టీల సమన్వయంతో ఓటర్ల జాబితాను పక్కాగా నిర్వహించాలని ఒక గ్రామంలో చనిపోయిన ఓటర్లను మరియు పెళ్లి చేసుకుని వెళ్లిపోయిన వాళ్లను, మరియు ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉంటే.. ఓటరు జాబితాను పరిశీలించి అలాంటి ఓటర్ ను గుర్తించాలని అలాగే కొత్తగా ఓటు అర్హత ఉండి ఇంకా నమోదు చేసుకోకుండా ఉంటే అలాంటి ఓటర్లు నమోదు చేయాలని తాసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల బిఎల్ఏలు పాల్గొన్నారు.

## ఉదిరిపికొండ లో త్రాగునీటి కోసం ధర్నా




కూడేరు, జూలై 7 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో కూడేరు మండల పరిధిలోని ఉదిరిపికొండ గ్రామంలో తాగునీరు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. దాంతో త్రాగడానికి నీరు లేక అగ్రహించిన మహిళలు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించడంతో దాదాపు అర్ధగంటసేపు జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.

## నిజాయితీ చాటిన యువకుడు.. పోగొట్టుకున్న బంగారం య-



ఆదోని, జూలై 7 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలో ఓ వ్యక్తి చూపిన నిజాయితీ అందరి ప్రశంసలు అందుకుంది. ఆదోని మండలం జీ.హోసల్లి గ్రామానికి చెందిన మాల మల్లేశ్వరి బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించుకుని వెళ్తుండగా పొరపాటున కొంత బంగారం కింద పడిపోయింది. ఎంత వెతికినా ఆ బంగారం కనిపించలేదు.

అదే సమయంలో అక్కడికి వచ్చిన గనేకల్ గ్రామానికి చెందిన చిన్న మల్లయ్య కిందపడిన బంగారాన్ని గుర్తించి స్వాధీనం చేసుకుని నేరుగా ఆదోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. సమాచారం మేరకు సీఐ ఎన్. రాజశేఖర్ రెడ్డి ఇరువురిని పిలిపించి వివరాలు ధృవీకరించిన అనంతరం బంగారాన్ని అసలు యజమాని మాల మల్లేశ్వరికి అందజేశారు. చిన్న మల్లయ్య ప్రదర్శించిన నిజాయితీని పోలీసులు, స్థానికులు అభినందించారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం --మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా



ఆదోని, జూలై 7 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలోని ఇందిరానగర్, మండిగిరి, అమరావతినగర్ ప్రాంతాల్లో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, అనంతరం ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి సంస్థ ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ టౌన్ ఇన్‌చార్జి మదాస్ జగన్నాథ్ మాదిగ, హెచ్. నరసింహ మాదిగ, విజయరాజు మాదిగ నాయకత్వం వహించారు. కార్యక్రమంలో అమరావతి అంజి, బుజ్జి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



ఆదోని, జూలై 7 (అనంత ప్రభ)

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 61వ జన్మదినం, ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదోని పట్టణంలోని క్రాంతినగర్‌లో ఎమ్మార్పీఎస్ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిరంతరం పోరాడుతోందన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ కన్వీనర్ మాదిగ మణికంఠ, టీడీపీ నాయకుడు చిన్న, తెలుగు యువత నాయకుడు భవానీశంకర్, జనసేన నాయకుడు పులిరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయరాం పాల్గొన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.